నిబంధనలు బేఖాతరు

- వ్యాపార సంస్థల్లో విచ్చలవిడిగా వంట గ్యాస్ సిలిండర్ల వినియోగం
- బహిరంగంగా ఉపయోగిస్తున్నా పట్టించుకోని అధికారులు
- నేరుగా సరఫరా చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్స్


వ్యాపార సంస్థలో ఉపయోగిస్తున్న గృహ అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్


వినియోగదారులకు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్న వంట గ్యాస్ సిలిండర్లు

సామర్లకోట: వంటగ్యాస్ వినియోగం రోజురోజుకూ పెరిగిపోవడంతో గ్యాస్ ధరలు చుక్కలను అంటుతున్నాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచింది. గ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని పూర్తిగా ఎత్తి వేసింది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్‌కు రూ.8 చొప్పున సబ్సిడీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతోంది. గ్యాస్ సబ్సిడీని ప్రభుత్వం ఎత్తివేసినా వినియోగదారులు పట్టించుకోవడం లేదు. కట్టెల పొయ్యిపై వంటలు చేసుకునే మహిళలకు దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. దీంతో ప్రతిఒక్కరూ గ్యాస్ పొయ్యిలు ఉపయోగించడంతో ధరలు పెంచుకుంటూ పోతున్నారనే విమర్శలు ఉన్నాయి. గ్యాస్ ధరలను అదుపు చేయవలసిన బాధ్యత కేంద్రంపై ఉంది. వ్యాపార సంస్థల్లో వాణిజ్య సిలిండర్‌ను వినియోగించాల్సి ఉండగా వాటి ధర పెరడగంతో నిబంధనలకు విరుద్ధంగా వంట గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తున్నారు. విషయం తెలిసినా సివిల్ సప్లయ్స్ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అధికారుల తీరుపై అనుమానాలు

ప్రస్తుతం ఇళ్లలో ఉపయోగించే 14.2 కేజీల గ్యాస్ సిలిండర్ ధర రూ.881 ఉండగా వ్యాపార సంస్థల్లో ఉపయోగించే 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధర రూ.1,821గా ఉంది. దాంతో వ్యాపార సంస్థల్లో ఇళ్లకు ఉపయోగించే గ్యాస్ సిలెండర్లను బహిరంగంగానే ఉపయోగిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్లలో ఉపయోగించే సిలిండర్లు బుకింగ్ చేసిన తరువాత మాత్రమే వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీలు నియమించిన డెలివరీ బాయ్స్ ద్వారా ఇళ్లకు చేరుతుంది. కాగా గ్యాస్ ఏజెన్సీలకు చెందిన డెలివరీ బాయ్స్ ఇళ్లకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను వ్యాపార సంస్థలకు బహిరంగంగానే సరఫరా చేస్తున్నారు. కొంత మంది వినియోగదారులు తమ అవసరాలకు మించి గ్యాస్ సిలిండర్లు రావడంతో వాటిని అమ్ముతున్నారనే వాదనలు ఉన్నాయి. కొంత మంది ఇళ్లలో ఉపయోగించే గ్యాస్‌ను వ్యాపార సంస్థల సిలిండర్లలోకి ఫిల్లింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ధనికుల నుంచి పేదల వరకూ వంట గ్యాస్ సిలిండర్ ధర ఒకే విధంగా ఉండటంపై కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తెల్లరేషన్ కార్డు దారులకు సబ్సిడీ ఇవ్వాలి



పేదలు, ధనవంతులకు వంట గ్యాస్ సిలిండర్ ధర ఒకే రకంగా ఉండటం అన్యాయం. తెల్లరేషన్ కార్డు దారులకు గ్యాస్ సిలిండర్‌ను 50 శాతం సబ్సిడీపై అందజేయాలి. ఐదు కిలోమీటర్ల వరకూ గ్యాస్ సిలిండర్ ఉచితంగా డెలివరీ చేయవలసి ఉండగా రూ.30 నుంచి రూ.50 వసూలు చేస్తున్నారు. వ్యాపార సంస్థల్లో బహిరంగంగా వంటగ్యాస్ వినియోగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

వేగి సత్యనారాయణ, తాపీ మేస్త్రి, సామర్లకోట

వ్యాపార సంస్థల్లో ఉపయోగించడం నేరం



ఇళ్లలోని వినియోగదారులకు సరఫరా చేస్తున్న వంట గ్యాస్ సిలిండర్లను వ్యాపార సంస్థల్లో ఉపయోగించడం నేరం. అలా ఉపయోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వ్యాపార సంస్థలకు విక్రయించే గృహ వినియోగదారులను గుర్తిస్తే వారి కనెక్షన్లు రద్దు చేస్తాం. ఈ విషయాన్ని డీఎస్ఓ దృష్టికి తీసుకు వెళ్లి స్పెషల్ డ్రైవ్ నిర్వహించేలా చూస్తాం. తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తే వ్యాపారస్తులు వంట గ్యాస్ సిలిండర్లు వినియోగానికి స్వస్తి పలుకుతారు.

కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, తహసీల్దార్, సామర్లకోట

క్లుప్తంగా

మున్సిపల్ కమిషనర్ బదిలీ


శ్రీకాంత్‌రెడ్డి

సామర్లకోట: పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి బదిలీ అయ్యారు. ఈ మేరకు సీడీఎంఏ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆమెకు ఆదేశాలు వచ్చాయి. ఆమె స్థానంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డిని మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

క్రీడాకారులకు యూనిఫాం అందజేత

పిఠాపురం: చిత్తూరులో ఈ నెల 15, 16 ,17 ,18 తేదీల్లో జరిగే అంతర్ జిల్లాల సబ్ జూనియర్ బాల బాలికల బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్లు పాల్గొంటాయి. ఈ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పిఠాపురంలో శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో క్రీడాకారులకు పిఠాపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ నాయకులు బుధవారం యూనిఫాం అందజేశారు. పిఠాపురం బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మొగిలి కాశీ విశ్వనాథం, పిఠాపురం జనసేన నాయకులు సునీల్, కొత్తపల్లి బుజ్జి, బొజ్జా మాణిక్యాలరావు, బి.కుమార్, పల్నాటి మధు, జాన్, బాబి తదితరులు క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసే అభినందనలు తెలిపారు.

బోట్ల తయారీ కేంద్రం మూసి వేయాలి


అమీనాబాదులో బోట్ల తయారీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

కొత్తపల్లి: మండలంలోని అమీనాబాదు సెంటర్ సమీపంలోని ఉన్న బోట్లు తయారీ కేంద్రాన్ని మూసివేయాలని పంచాయతీ కార్యదర్శి ఆర్ఎస్ కుమార్ సూచించారు. ఈ మేరకు బుధవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోట్ల తయారీ కేంద్రం గ్రామం మధ్యలో ఉండడం వలన ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇటీవల బోట్ల తయారీ కేంద్రం నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు గ్రామానికి దగ్గరగా ఉండడం వలన ఈ కేంద్రాన్ని మూసి వేయాలని కేంద్రం వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. గ్రామానికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపలి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

డీఎల్‌డీఓ కార్యాలయం పరిశీలన


డీఎల్‌డీఓ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న సీఈఓ లక్ష్మణరావు తదితరులు

సామర్లకోట: పెద్దాపురంలోని డీఎల్‌డీఓ కార్యాలయాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి లక్ష్మణరావు సూచించారు. రామారావుపేటలోని డీఎల్‌డీఓ కార్యాలయాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. వచ్చే నెలలో కార్యాలయాన్ని ప్రారంభిస్తామని, దీనిని దృష్టిలో ఉంచుకొని కార్యాలయానికి రంగులు వేసి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. గతంలో రామారావుపేటలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయాన్ని డీఎల్‌డీఓ కార్యాలయంగా మార్పు చేస్తున్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ ప్రసాదరావు, ఎంపీడీఓ డి.శ్రీలలిత, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు కాండ్రకోటలో రక్తదాన శిబిరం

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పెద్దాపురం మండలం కాండ్రకోటలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ డి.శ్రీలలిత తెలిపారు. యువత, మండల స్థాయి అధికారులు పాల్గొన్ని రక్తదానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

కొత్తపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వెంకటరమణ తెలిపారు. పిఠాపురం-ఉప్పాడ రోడ్డులోని వాకతిప్ప శివారు కొమరగిరి జంక్షన్ వద్ద సత్తెమ్మ తల్లి ఆలయ సమీపంలో ప్రధాన తాగునీటి పైపులైన్ మరమ్మతులకు గురైంది. ఈ మేరకు కొమరగిరి, గోర్స గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి


బాలికలకు అవగాహన కల్పిస్తున్న దుర్గారాణి

పిఠాపురం: పోక్సో చట్టం పట్ల బాలికలు అవగాహన పెంచుకోవాలని జిల్లా బాలాల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి సూచించారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి కె.విజయ ఆదేశాల మేరకు పిఠాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సీహెచ్ఎస్‌కే దుర్గా దేవి ఆధ్వర్యంలో బుధవారం పిఠాపురం మండలం కందరాడలో కిశోరి వికాసంపై సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారాణి మాట్లాడుతూ పోక్సో చట్టంపై కిశోరి బాలికలకు అవగాహన కల్పించారు. బాలల హక్కులు, చట్టాలను వివరించారు. కౌమార దశలో సమస్యలు, ఆరోగ్యం, నాపోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ,బాల్యవివాహ నిర్మూలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 10 వరకూ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అనుపమ, అంగన్‌వాడీ కార్యకర్తలు బేబీ, సత్యవాణి, ఎ.కనక దుర్గ, వెంకట రత్నం, రత్నా కుమారి, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

రాఘవమ్మ చెరువును రక్షించండి

- చెరువులో జోరుగా మట్టి తవ్వకాలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు


పెద్దాపురం మండలం ఆర్బీపట్నం రాఘవమ్మ చెరువులో మట్టి తవ్వకాలు

సామర్లకోట: పెద్దాపురం మండలం ఆర్‌బీపట్నం రెవెన్యూ పరిధిలోని 170 ఎకరాల రాఘవమ్మ చెరువును రక్షించాలని ఆర్‌బీ పట్నం-ఆర్‌బీ కొత్తూరు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చెరువులో మట్టిని కొందరు అక్రమంగా తవ్వేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. అలాగే చెరువును నాశనం చేస్తున్నారని ఆర్‌బీ కొత్తూరు, ఆర్బీపట్నం గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు చెరువును రక్షించాలని సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు కె వెంకటేష్, ఎం.శ్రీనివాసరావు, పి.సురేష్, ప్రకాష్ తెలిపారు. రెండు గ్రామాల కూడలి ప్రదేశంలో ఉన్న ఈ చెరువు నీటిని ఉపయోగించి పలువురు రైతులు పంటలు సాగు చేస్తున్నారు. చెరువును చదును చేయడానికి, మట్టి తీయడానికి అనుమతి ఉందని, రైతుల పొలాలకు ఉచితంగా మట్టిని అందిస్తున్నామని చెబుతూ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని రైతులు ఆరోపించారు. రైతుల పొలాలకు మట్టి కావాలని కోరితే వారు చెప్పినంత సొమ్ము ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువును ఇష్టానుసారంగా లోతుగా తవ్వేయడం వలన వర్షాలు వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. నీటి కోసం పశువులు చెరువులోకి దిగితే గోతుల్లో పడి బయటకు వచ్చే అవకాశం లేదని తెలియజేస్తున్నారు. మట్టి మాఫియాకు చెక్ పెట్టి చెరువును రక్షించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సార్వత్రిక సమ్మెపై ప్రచార ర్యాలీ



పులిమేరులో ప్రచార ర్యాలీ చేస్తున్న ఏపీఆర్‌సీఎస్ ప్రతినిధులు

సామర్లకోట: కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ మోర్చ పిలుపు మేరకు ఈ నెల 20న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఏపీఆర్‌సీఎస్) రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. పెద్దాపురం మండలం పులిమేరులో బుధవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య, ఏపీఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెపై ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ ఢిల్లీలో కేంద్రంలో మోదీ ప్రభుత్వం రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయలేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వల్లూరి రాజబాబు, కుంచే అంజిబాబు, డి.నారాయణమూర్తి, డి.సురేష్, రెడ్డి దుర్గాదేవి, వర్థను శివాజీ, మసలి బాబు, నాగేశ్వరరావు, పి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

గండేపల్లి: వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని సీఐ వైఆర్కే శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాటు తుపాకులు, బాంబులు, విద్యుత్ తీగలు ఉపయోగించి వన్య ప్రాణులను వేటాడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ఎవరైనా నాటు బాంబుల తయారీ, విద్యుత్ ఉచ్చులకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సమాచారం అందించాల

జగ్గంపేట: స్థానిక పోలీస్ సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో అడివి జంతువులను వేటాడే వారి సమాచారం అందించాలని జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాసరావు సూచించారు. ఈ మేరకు గ్రామ అధికారులకు లెటర్స్ పంపారు. జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ వైర్లు అమర్చడం, నాటు తుపాకులు వాడడం లాంటి చర్యలకు కొంతమంది పాల్పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.

'ఎత్తిపోతల'ను పరిశీలించిన రాష్ట్ర అధికారుల బృందం


వేట్లపాలెం ఎత్తిపోతల పథకాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

సామర్లకోట: మండల పరిధిలోని ఎత్తి పోతల పథకాల నిర్వహణను రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థకు చెందిన అధికారుల బృందం బుధవారం పరిశీలించింది. ఇటీవల ఎత్తిపోతల పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలను సేకరించగా అనేక ఎత్తిపోతల పథకాల నిర్వాహకులు పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని తీర్మానాలు చేశారు. దీంతో నీటిపారుదల అభివృద్ధి సంస్థకు చెందిన అధికారులు బుధవారం వేట్లపాలెం, మేడపాడు, పీబీ దేవం ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. ఆయా పథకాలకు సంబంధించి పైపులైన్ల మార్పు, పంపుసెట్లు, మోటారు, ప్యానెల్ బోర్డు, విద్యుతు ట్రాన్సుఫార్మర్ల మార్పు వంటి అంశాలను తనిఖీ చేసి ఆయా పథకాలకు అవసరమైన పనులను గుర్తించారు. ఆయా ఎత్తిపోతల పథకాల పరిధిలో సాగవుతున్న ఆయకట్టు వివరాలను సేకరించారు. వేట్లపాలెం ఎత్తిపోతల పథకం నుంచి పెద్దాపురం మండలం రాజభూపాలపట్నం రాగబొమ్మ చెరువుకు నీరు అందేలా పైపులు ఏర్పాటు చేయాలని ఎత్తిపోతల కార్యనిర్వాహక అధ్యక్షుడు వేగుళ్ల బాబ్జి ఆయకట్టు రైతులతో కలిసి అధికారుల బృందానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకట్రావు, రాంబాబు, అసిస్టెంట్ ఇంజినీరు సురేంద్ర, సాంకేతిక నిపుణుడు ప్రసాద్ పాల్గొన్నారు.

జోరుగా మున్సిపల్ పాఠశాలల్లో చేరికలు


తెలంగాణ నుంచి వచ్చిన విద్యార్థినికి తొమ్మిదో తరగతిలో అడ్మిషన్ ఇస్తున్న హెచ్‌ఎం సాయిరామకృష్ణ

సామర్లకోట: మున్సిపల్ హైస్కూళ్లలో చేరికలు జోరందుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా తల్లికి వందనం పథకం అమలు చేయకపోవడంతో అనేక మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మున్సిపల్ పాఠశాలల్లో చేరుతున్నారు. స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులు బుధవారం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల వివరాలను సేకరించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం, ఉచిత విద్య, నాణ్యమైన భోజనం, యూనిఫాం, ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాల్లో విశాలమైన ఆట స్థలాలు ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ ఆటలాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు వి. రాజు, కె.శ్రీనివాసులు పాల్గొన్నారు.

విజ్ఞాన గనులు గ్రంథాలయాలు


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు


శిక్షణలో బొమ్మ వాచీలు తయారు చేసిన విద్యార్థులు

- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి నాగరాజు
- విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ

పిఠాపురం: గ్రంథాలయాలు విజ్ఞాన గనులు, జ్ఞాన సముపార్జనకు సోపానాలు అని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు అన్నారు. పిఠాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను బుధవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కథలు చదివించడం, కథలు చెప్పడం, కథపై విశ్లేషణ చేయడంపై శిక్షణ ఇచ్చారు. చేతి రాతపై చేతి రాత నిపుణులు బి.రామకృష్ణ, హ్యాండ్ క్రాఫ్ట్‌పై దొంతమూరు జెడ్పీ హైస్కూల్ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు కె.శ్రీదేవి శిక్షణ ఇచ్చారు. పేపర్‌తో వివిధ కళాకృతులు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులను వారు తీసుకున్న శిక్షణపై ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 36 మంది విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయాధికారి ఆర్.వెంకటరాము తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ

సామర్లకోట: పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ (పీసీసీ) సమ్మర్ క్యాంప్‌లో భాగంగా బుధవారం విద్యార్థులు బొమ్మ వాచీలను తయారు చేశారు. పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనంలో జరుగుతున్న సమ్మర్ శిక్షణలో భాగంగా పేపర్ గ్లాసులతో బొమ్మల తయారీపై శిక్షణ ఇవ్వగా వెంటనే విద్యార్థులు అవగాహన పెంచుకొని వాటిని తయారు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు కరాటే, వ్యాయామం, దేశభక్తి గేయాలపై తెప్పల యోగేష్, లోకేష్ శిక్షణ ఇచ్చారు. పీసీసీ గౌరవ అధ్యక్షుడు బుద్ధ శ్రీనివాసు విద్యార్థులకు పేపర్ గ్లాసులతో బొమ్మ వాచ్‌ల తయారీపై శిక్షణ ఇచ్చి వారితో బొమ్మలు తయారు చేయించారు. సమ్మర్ క్యాంప్ వినోదం, విజ్ఞానం కోసం నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసు తెలిపారు. క్లబ్ ప్రతినిధులు రొంగల అరుణ్, కోనరెడ్డి రవికుమార్, మణికంఠ, సాయి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్


సీఎంఓ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మండల స్థాయి అధికారులు

సామర్లకోట: రాష్ట్ర సీఎంఓ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పట్ల అధికారులు ప్రజలకు సంతృప్తి కరమైన సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో పని తీరు సక్రమంగా లేదన్నారు. తహసీల్దార్ కార్యాలయం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సీఎంఓ కార్యాలయం అధికారి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.హిమామహేశ్వరి, తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి, మండల వ్యవసాయాధికారి ఐ.సత్య, డిప్యూటీ తహసీల్దార్ పద్మజారెడ్డి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.